www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

పశ్చిమబెంగాల్ రాష్ట్రం హౌరా లో జరుగుతున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభల్లో కార్యదర్శి నివేదిక పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర నాయకులు వందవాసి నాగరాజు

రాజకీయాల్లో యువత ముందుండాలి

ప్రజాశక్తి - కెవిబిపురం (తిరుపతి జిల్లా)

యువత అన్ని రంగాల్లోనూ, అన్ని పార్టీల్లోనూ ముందుండాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలోని రాయపేడు యువతులతో ముఖాముఖి నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి యువతకు ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేదన్నారు. యువతుల జీవితాలు నాశనం చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇకనైనా యువత ముందడుగు వేసి టిడిపిని ఆదరించాలని, అపుడే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. గురువారం ఉదయం రాయపేడు విడిదికేంద్రం వద్ద 21వ రోజు పాదయాత్ర ప్రారంభ సందర్భంగా స్వాగతం పలికారు. రాగిగుంటలో భోజన విరామం ఇచ్చారు. రాత్రి బైరేజికండ్రిగ విడిది కేంద్రంలో బస చేయనున్నారు.

తిమ్మసముద్రం గ్రామంలో ఎస్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ నిధులను వారికే దక్కేలా చూస్తామన్నారు. డికెటి భూములు బీసీల చేతుల్లోకి వెళ్లిపోయిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామన్నారు. రాజులకండ్రిగ గ్రామంలో రైతులతో మాట్లాడుతూ సైకో ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరగలేదన్నారు. పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. వ్యవసాయానికి మీటర్లు పెడితే పగలగొట్టాలని పిలుపునిచ్చారు. మీటర్లు పెట్టేందుకు రైతులు ఎవరూ అంగీకరించొద్దన్నారు. అధికారులను తరుముకోవాలని పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. రుణమాఫీ, సబ్సిడి రుణాలు, గిట్టుబాటు ధర, భూసార పరీక్షలు లేకుండా జగన్ ప్రభుత్వం రైతులను దగా చేసిందన్నారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడోస్థానంలో ఉందన్నారు. రాగిగుంట గ్రామంలో టిఎన్‌టియుసి అధ్యక్షులు తెరని జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజసంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో రాష్ట్ర ముదిరాజ సాధికార సంఘం కన్వీనర్ పిఎల్‌రావు ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్ పాల్గొన్నారు.

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రత్యామ్నాయ విధానాలు ప్రకటించాలి : రైతుసంఘం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో వైసిపికి ప్రత్యామ్నాయ విధానాలను ప్రకటించకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి నారా లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో వైసిపికి ప్రత్యామ్నాయ విధానాలను ప్రకటించకుండా, కేవలం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమే పనిగా పెట్టుకున్నారన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులకు టిడిపి హయాంలో ఏం చేస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు...

స్టడీ మెటీరియల్ ట్యాబ్‌లు: కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్రంలోని గుంటూరు, తిరుపతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం యూనిసెఫ్ సహకారంతో స్టడీ మెటీరియల్ ట్యాబ్ లను అందించడం కలెక్టర్ కె. వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పద్మావతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగంలో ఎప్పటికప్పుడు సాంకేతికత అందిపుచ్చుకొని సామాన్య ప్రజలకు మంచి వైద్యం అందించాల నే ఉద్దేశంతో నేడు స్టడీ మెటీరియల్ కలిగిన ట్యాబ్ లను అందించడం జరిగిందని , సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న మిడ్ వైఫరీ విద్యార్థులు 30 మందికి, పది మంది బోధనా అధ్యాపకులు ట్యాబ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియరోజా, డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ పార్థసారథి , నర్సింగ్ కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో కుతూహలమ్మ అంత్యక్రియలు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు

మండలంలోని వింజం పంచాయతీ వి.లక్ష్మిరెడ్డిపల్లె దళితవాడలో గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మకు అంత్యక్రియలు నిర్వహించారు. బుధవారం ఉదయం మాజీ మంత్రి కుతూహలమ్మ మృతిచెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులు ఆమె భౌతికకాయాన్ని తిరుపతి నుండి వారి స్వగ్రామం వి.లక్ష్మి రెడ్డిపల్లి దళితవాడకు గురువారం ఉదయం తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకుని పలువురు టిడిపి,వైసిపి, కాంగ్రెస్, బిజెపి, జనసేన పార్టీల నేతలతో పాటు, అధికారులు భారీ ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఆర్డీవో రేణుక, చిత్తూరు డిఎస్పి శ్రీనివాసమూర్తిల సమక్షంలో గురువారం సాయంత్రం కుతూహలమ్మ భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించే చోట పోలీసులు తుపాకులతో మూడు రౌండ్లు గాల్లోకి కాల్చి గౌరవ వందనం సమర్పించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యేలు గాంధీ, లలిత కుమారి, బగ్గిడి గోపాల్, మాజీ ఎమ్మెల్యే సీకేబాబు సతీమణి సికె లావణ్య, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మనోహర్ నాయుడు, నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు నాయుడు, మాజీ సి డిసిఎంఎస్ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి, తహసిల్దార్ ఇన్బనాథన్ నివాళులు అర్పించారు.

నివాళి అర్పిస్తున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

ప్రాజెక్టుల పూర్తికి సుదీర్ఘ పోరాటం : సిపిఐ

ప్రజాశక్తి - తిరుపి అర్బన్

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం అవుతున్నాయని, నిర్మాణం పూర్తి చేసేందుకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. కరకంబాడి సమీపంలోని తారకరామనగర్ వరకూ స్కూటర్‌ర్యాలీ నిర్వహించి గాలేరు-నగరి సుజల స్రవంతి, మల్లిమడుగు ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరునగరి ప్రాజెక్టుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టులు ద్వారా తిరుపతి, చిత్తూరు జిల్లాలో 1,03,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. కడప జిల్లాలో 1,50,000ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కడప జిల్లా లో గండికోట రిజర్వాయర్ లో 26 టీఎంసీ ల నీరు ఉండగా దాని కింద కాలువలు,రిజర్వాయర్లు పనులు చేపట్టక పోవడం దురదష్టకరం అన్నారు. అక్కడే ఉన్న బాలాజీ రిజర్వాయర్ ను పట్టించుకోకపోగా మల్లెమడుగు ప్రాజెక్టు లో 2.6 టీఎంసీ ల నీటి నిల్వకు సామర్థ్యం పెంచాల్సి ఉందన్నారు. రాయలసీమలో ఈ మూడేళ్లు గా ఎక్కడా ఇరిగేషన్ పనులు చెయ్యలేదన్నారు. ఈ క్రమంలో సిపిఐ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకుని ప్రాజెక్టుల నిర్మాణ సాధనకు సుదీర్ఘ పోరాటం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.హరినాథ్‌రెడ్డి, జగదీష్, జయలక్ష్మి, తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి, చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజన్ పాల్గొన్నారు.

గాలేరు-నగరి శిలాఫలకం వద్ద నాయకులు

కామాంధుడు వెంకటేశ్వర్లును శిక్షించాలి : సిఐటియు

ప్రజాశక్తి - సత్యవేడు

అంగన్‌వాడీ కార్యకర్తపై లైంగిక వేధింపులకు పాల్పడిన వెంకటేశ్వర్లును కఠినంగా శిక్షించాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం.రమేష్, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు నిర్మల డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం సోమవారం పోలయ్య కొడుకు ఎం.వెంకటేశ్వర్లు అంగన్‌వాడీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న టీచర్ అంగన్‌వాడీ భవనంలో బాత్రూం లేక ఎదురుగా ఉన్న ఇంటి బాత్రూంకు వెళ్లగా అక్కడే కాపుగాసి ఉన్న కామాంధుడు వెంకటేశ్వర్లు బాత్రూం తలుపు తట్టి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని వారు మండిపడ్డారు. బాత్రూం తలుపు తీసిన ఆమెకు 500 నోట్ల కట్ట చూపించి మానసికంగా ఇబ్బంది పెట్టాడన్నారు. అంగన్‌వాడీ టీచర్ కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు రావడంతో వెంకటేశ్వర్లు పరుగు పెట్టాడన్నారు. వెంటనే బాధితురాలు శ్రీసిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారని, వెంకటేశ్వర్లును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీసిటీ ఎస్ఐ స్పందిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు.

నేడు ఏపీపీఎస్సీ ఎండోమెంట్ ఈవో గ్రేడ్ 3 పరీక్షలు : డిఆర్ఓ

తిరుపతి టౌన్ : ఈనెల 17న ఎండోమెంట్ ఈవో గ్రేడ్ 3 పరీక్షలు ఆన్లైన్ విధానంలో ఇయాన్ డిజిటల్ రామిరెడ్డి పల్లె పరీక్ష కేంద్రంగా నిర్వహించనున్నట్లు డిఆర్ఓ తెలిపారు. ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డిఆర్ఓ అధ్యక్షతన డిఆర్ఓ ఛాంబర్ నందు పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ రామిరెడ్డిపల్లి వద్దగల ఇయాన్ డిజిటల్ నందు ఆన్లైన్ ఎగ్జామ్స్ రెండు సేషన్ల లో నిర్వహించనున్నామని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 వరకు, అలాగే 2.30 నుండి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రతి సెషన్ లోను 180 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని ,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్పై ప్రియాంక, ఏఈ ఎలక్ట్రిసిటీ నాగరాజు, ఆర్టీసీ సత్యనారాయణ రెవిన్యూ అధికారులు. పాల్గొన్నారు

ఎస్ఐ ప్రాథమిక రాత పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఎ వి ఎ న్ - ఎల్‌పిఆర్‌బి ఎస్ఐ ప్రాథమిక పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహణకు రీజినల్ కోఆర్డినేటర్, చీఫ్ సూ ప రింటెం డెంట్లు, పోలీసు అధికారులతో నోడల్ అధికారి పి.జగదీష్ సమీక్ష నిర్వహించారు. ఈనెల 19న ఆదివారం జరగనున్న నేపథ్యంలో అదనపు ఎస్పి జగదీష్ ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో అదనపు ఎస్పిలు వెంకటరావు, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, మునిరామయ్య, రీజినల్ కోఆర్డినేటర్ ఆర్‌విఎస్ సత్యనారాయణలతో పరీక్షల నిర్వహణ, భద్రతపై సమీక్షించారు. అభ్యర్థులు ఖచ్చితంగా ఒరిజినల్ గుర్తింపు కార్డు, హాల్‌టికెట్, బ్లూ/బ్లాక్ బాల్‌పెన్నును మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి లు సురేంద్ర రెడ్డి ఎస్బి, నరసప్ప వెస్ట్, మురళీకష్ణ ఈస్ట్, నాగసుబ్బన్న ఎస్సిఎస్టి సెల్, కాటమరాజు ట్రాఫిక్, సుధాకర్ సిసిఎస్ హాజరయ్యారు.

'ఈచ్ వన్ - టీచ్ వన్' లో విద్యార్థి వాలంటీర్ల పాత్ర

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో యూనిట్ 7 అధికారి డా.పి.మాధవి ఆధ్వర్యం లో జరుగుతున్న ప్రత్యేక శిబిరం లో భాగంగా 5వ రోజు కార్యక్రమంలో వాలంటీర్లు కుంట్రపాకంలో దళితవాడ, మాలాడి వీధుల్లో తిరిగ ఆర్థిక, సామాజిక, సాంఘిక అంశాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్‌పిపి స్కూల్ లోని విద్యార్థులందరికి విజ్ఞాన పోటీల్లో భాగంగా లెక్కలు, ఇంగ్లీషు, తెలుగు పాఠ్యాంశాలకు సంబందించిన అంశాలపై వాలంటీర్లు పోటీలు పెట్టి , బహుమతులను అందచేశారు. విద్యార్థి వాలంటీర్లు తెలుగు ఒత్తులు , గుణింతాలు , పదాలతో చార్ట్ ను తయారు చేసి ప్రిన్సిపాల్ వి.రాజేశ్వరికి అందజేసారు. మధ్యాహనం వాలంటీర్లు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు . విద్యార్థి వాలంటీర్లు అల్పహారంలో భాగంగా మారి మిశ్రమాన్ని తయారు చేసి విద్యార్థులకు అందచేశారు.

రీ సర్వే, గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

తిరుపతి టౌన్ : జిల్లాలో రీసర్వే వేగవంతం చేయాలని, జాతీయ రహదారుల భూసేకరణ, గహ నిర్మాణాలు వేగవంతం చేయాలని,. ఈ కే వై సీ వరి ధాన్య సేకరణ నమోదు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం రీ సర్వే, ఇంటి స్థలాలు, హౌసింగ్, పంచాయతీ రాజ్, గ్రామీనాభివద్ధి శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖల అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంబంధిత కార్యదర్శులతో అమరావతి నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, జెసి డి కే బాలాజీ హాజరయ్యారు.

అంగన్వాడీ కేంద్రం సందర్శన

తిరుపతి(మంగళం):పద్మావతి పురం లోని అంగన్వాడీ కేంద్రాన్ని శిశు సంక్షేమ శాఖ సెక్టార్ సిరి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఇస్తున్న ఆహారం, ప్రీ ప్రైమరీ ద్వారా పిల్లలకు బోధిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. అలానే సచివాలయాన్ని సందర్శించి ఏఎన్ఎం లతో మాట్లాడి స్థానికంగా ఐదేళ్లలోపు పిల్లల ఆరోగ్యాన్ని, బాలింతలకు అందుతున్న పోషక పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడి జయలక్ష్మి, డైరెక్టరేట్ సిబ్బంది రోజా రమణి, అన్నపూర్ణ, సునీత, నరసింహమూర్తి పాల్గొన్నారు.

పట్టభద్రులు, టీచర్ ఎంఎల్‌సి నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, టీచర్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జిల్లా కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారాయణన్ గురువారం కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, టీచర్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు 2023కు సంబంధించి తొలిరోజున రెండు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తూ నోటిఫికేషన్‌ను జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను నేడు విడుదల చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 23వ తేదీ గురువారం వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతుందని, ఫిబ్రవరి 24న శుక్రవారం నామినేషన్‌ల స్క్రూటినీ చేయడం జరుగుతుందని తెలిపారు. 27వ తేదీన సోమవారం నామినేషన్‌ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని తెలిపారు. మార్చి 13న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 16న గురువారం కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, మార్చి 21న మంగళవారం ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గ టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిత్తూరుకు చెందిన 66 ఏళ్ళ జి.రామమూర్తి, గ్రాడ్యుయేట్‌ల ఎమ్మెల్సీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన 42 సంవత్సరాల కె.శ్రీకాంత్ చౌదరి నామినేషన్లు దాఖలు చేసారని రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ తెలిపారు.

స్థానిక సంస్థల ఎంఎల్‌సి నోటిఫికేష విడుదల

చిత్తూరు లోకల్ అథారిటీస్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసిన రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ భారత ఎన్నికల కమిషన్ ఢిల్లీ వారి ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నందలి చిత్తూరు అథారిటీస్ నియోజకవర్గం ఒక ఎమ్మెల్సీ ఎన్నికకు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. చిత్తూరు లోకల్ అథారిటీస్ నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేయువారు 16 నుండి ఈనెల 23వ తేదీ గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. నామినేషన్ పత్రాలు జిల్లాకలెక్టర్ కార్యాలయంలో పొందవచ్చునని, నామినేషన్లు దాఖలు చేసేవారు ఐదుగురు మాత్రమే రిటర్నింగ్ అధికారి వద్దకు రావలసి ఉంటుందని తెలిపారు. 24వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు విత్‌డ్రాల్ చేసుకొనేవారు ఈ నెల 27వ తేదీ సోమవారం ఉదయం 11గంటల నుండి సాయంత్రం 3గంటల లోపు విత్‌డ్రాల్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ సెలవురోజులలో నామినేషన్లు స్వీకరించబడవుని తెలిపారు. మార్చి 13వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి : సిపిఎం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి అర్బన్ మండలం మంగళం ప్రధాన మార్గానికి ఆనుకుని ఉన్న వెంకటేశ్వర కాలనీ సమీపంలోని ప్రభుత్వ కాలువ పోరంబోకు భూమిని హైకోర్టు ఉత్తర్వులతో ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి-కరకంబాడి ప్రధాన మార్గం వెంకటేశ్వర కాలనీ సమీపంలోని సర్వే నంబర్ 2 లో గతంలో పంచాయతీ కార్మికులకు ఇంటి స్థలాల కోసం గుడిసెలు ఏర్పాటు చేస్తే అప్పటి పంచాయతీ అధికారులు ఆ గుడిసెలను తొలగించారని గుర్తు చేశారు. ఆనాడు ఆ స్థలంలో పంచాయతీ కార్యాలయం నిర్మాణం చేయాలని బోర్డును సైతం అధికారులు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కోసం ఈ భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే తుడా అనుమతితో కొంతమంది లేఅవుట్లు వేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ భూమిపై సిపిఎం ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలు వెల్లడిస్తామన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని, లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కే. వేణుగోపాల్, పి. బుజ్జి పాల్గొన్నారు.

శివరాత్రికి 429 ప్రత్యేక బస్సులు : ఆర్ఎం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తుల శైవక్షేత్రాల దర్శనం కోసం 429 ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పి చంగల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 17 నుండి 19వ తేదీ వరకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీస్‌లను నడుపుతున్నారన్నారు. తిరుపతి జిల్లా పరిధిలోని ముఖ్యమైన శైవ క్షేత్రాలు శ్రీకాళహస్తి, తలకోన, కైలాస్ కోన, సదాశివకోన, మూలకోన, గుడిమల్లం, అవంతి కోన , పంట్రంగం, పిచ్చాటూరు, ఏకసిరి తిప్ప వంటి ప్రదేశాలకు 429 ప్రత్యేక బస్ సర్వీసులను మూడు రోజులపాటు నడుపుతున్నామన్నారు. ఈ సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రిషివ్యాలీ తరహాలో తాటితోపు ప్రాథమిక పాఠశాల

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి రూరల్ మండలం తాటితోపులోని టీటీడీ ప్రాథమిక పాఠశాలను రిషి వ్యాలీ పాఠశాల తరహాలో మోడల్ స్కూల్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని జేఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. శ్రీ పద్మావతి విశ్రాంతి గహంలో గురువారం సాయంత్రం ఆమె టీటీడీ విద్యా సంస్థలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రిషివ్యాలి తరహాలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. వచ్చేఏడాది నుంచి తాటితోపు పాఠశాలలో రుషి వ్యాలి తరహా బోధన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఒకే తరహా సిలబస్, మోటివేషన్ తరగతులు, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. 100 శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. టీటీడీ విద్యా సంస్థలన్నింటిలో సాఫ్ట్వేర్ అప్డేట్ చేయాలని, ప్రతి కళాశాల, పాఠశాలకు ప్రత్యేకంగా వెబ్సైట్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేయాలన్నారు. డిఈవో భాస్కర్ రెడ్డి, ఐటి జిఎం సందీప్ , ఈఈలు మనోహర్ , వేణుగోపాల్ , అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ , విద్యుత్ విభాగం డిఈ సరస్వతి పాల్గొన్నారు.

విద్యాసంస్థల సమీక్షలో జేఈవో సదా భార్గవి

సూపరింటెండెంట్ రవికి కమిషనర్ అభినందనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వ్యర్థాల నుంచి సంపద సృష్టించడం ఎలా అనే అంశంపై కాంబోడియాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధిగా పాల్గొని ప్రజెంటేషన్ చేసిన తిరుపతి నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ పి.రవిని గురువారం కమిషనర్ అనుపమ అంజలి అభినందించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జపాన్ ప్రభుత్వం కాంబోడియాలో నిర్వహించిన సదస్సులో 35 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారని, భారతదేశం నుంచి ముఖ్యంగా తిరుపతి నగర పాలక సంస్థ నుంచి తాను ఒక్కడినే హాజరయ్యానని తెలిపారు. చెత్తను సేకరించి వాటిని ఎరువులు, గ్యాస్, సిమెంట్ బ్రిక్స్ తదితరాలుగా ఉపయోగించుకుని సంపదను ఏ విధంగా సృష్టించుకోవచ్చు అనేది వివరంగా చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, రెవెన్యూ అధికారి కెఎల్ వర్మ, ఆరోగ్య అధికారి హరికృష్ణ, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

సిటీ ఆపరేషన్ సెంటర్ పనులు పరిశీలన

తిరుపతి కార్పొరేషన్ పాత భవనాన్ని తొలగించి అదే ప్రాంతంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ పనులను తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి గురువారం పరిశీలించారు. ఇంజినీరింగ్, ఎయికామ్ ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడుతూ సిఒసి భవనం పూర్తయితే నగర పాలక సంస్థ ఆధునిక వసతులతో ప్రజలకు అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకుని పనులు ఆలస్యం కాకుండా పూర్తి చేయాలన్నారు. 80 కోట్లతో నిర్మిస్తున్న ఈ భవనాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ, డిఈ దేవిక, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా చెత్తసేకరణ కేంద్రాలు

ప్రారంభానికి నోచుకోని వైనం..

ప్రజాశక్తి- ఓజిలి : ప్రతి పల్లెల్లో సంపూర్ణ స్వచ్ఛత సాధించేలా.. ఇంటింటా చెత్త సేకరించాలని దాని నుంచి సంపద సృష్టించి తద్వారా పంచాయతీల ఆదాయం పెంచుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాకుండా అదే చెత్తతో ఎరువులను తయారుచేసి రైతులకు అమ్మగా వచ్చిన నిధులతో పంచాయతీ అభివద్ధికి వినియోగించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె శుభ్రతకు చర్యలు చేపట్టింది. జాతీయ ఉపాధి హామీ నిధులు నుంచి జనాభాను బట్టి రూ.5 నుంచి 7లక్షల వరకు మంజూరు చేసింది.

ఓజిలి మండలంలో మొదటిగా చెత్తసేకరణ కేంద్రాన్ని తాటాకులతో ఏర్పాటు చేసిన అధికారులు కొన్ని కారణాలు చేత తాటాకులు తొలగించారు. ఆ తర్వాత డంపింగ్ యార్డ్ (చెత్త సేకరణ కేంద్రాలు) రేకులతో నూతనంగా ఇప్పటికే కొన్ని సిద్ధమయ్యాయి. అయితే సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఈ చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభానికి

నోచుకోకపోవడంతో ప్రభుత్వం ఆశయం నీరుకారిపోతుంది. కొన్ని గ్రామాల్లో చెత్త సేకరణ కేంద్రాలు ఇప్పటి వరకు పనులు కూడా చేపట్టకపోవడంతో పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలతో నిండిపోయింది. స్వచ్ఛభారత్ అంటూ అధికారులు హడావుడి తప్ప ఆచరణకు మాత్రం నోచుకోవట్లేదు. ఇప్పటికే వర్మీకంపోస్ట్‌కు వివిధ గ్రామాల్లో మంచి డిమాండ్ ఉంది. చెత్తసేకరణ కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఎరువులను అందజేస్తే పంచాయతీలకు ఆదాయం చేకూర్తుందని పలువురు సూచిస్తున్నారు.

నిరుపయోగంగానే యంత్రాలు...

చెత్తను తరలింపు నిమిత్తం 2018- 2019 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంచాయతీలకు సబ్సిడీపై పంపిణీ చేసేందుకు ఆటోలు కొనుగోలు చేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లోని పంచాయతీలకు అందుబాటులో ఉన్నాయి. పారిశుద్ధ్యం నిర్వహణకు ప్రభుత్వం పెద్దమొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో పట్టించుకోక ఫలితాలు రావడంలేదన్న విమర్శలున్నాయి.

క్లాప్ మిత్రులను ఉన్నప్పటికీ..

చెత్త తరలింపు నిమిత్తం ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక క్లాప్ మిత్రులను నియమించారు. చెత్తను సేకరించి కేంద్రాల్లో కుళ్లబెట్టాలి. ఆ తర్వాత వానపాములను వదిలి వర్మీ కంపోస్టు తయారు చేయాలి. దానిని మార్కెటింగ్ చేయడం ద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తుంది. ఉదయాన్నే చెత్తసేకరణ సమయంలో ఫోటోలు తీసి జియోట్యాగింగ్ చేయాలని నిబంధనలు ఉండడంతో కొన్ని గ్రామాల్లో ఇక్కడి వరకు బాగానే చేస్తున్నారు. ఆ తర్వాత చెత్తను తీసుకెళ్ళి గ్రామ చివర్లో చేయడమో లేదా సంపద కేంద్రాల తగులబెట్టడమో చేస్తున్నారు. దీంతో చెత్తసేకరణ కేంద్రాలు ఉండీ ప్రయోజనం లేకుండా పోతోందని ప్రజల్లో అసంతప్తి వ్యక్తమవుతోంది.

తపాలా జీవిత భీమాతో మెరుగైన సౌకర్యం

ప్రజాశక్తి-గూడూరు: తపాలా జీవిత భీమాతో మెరుగైన సౌకర్యాలు కల్పించబడతాయని గూడూరు ప్రధాన తపాలా కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌విఎ కె కుమార్ పేర్కొన్నారు. కుటుంబ యజమానికి ఏదైనా ఇబ్బంది కలిగితే, ఆ విపత్కర స్థితిలో ఆర్థికంగా, ఆసరాగా గ్రామీణ తపాలా జీవిత భీమా ఆదుకుంటుందని గూడూర్ పోస్టల్ సూపరింటెండెంట్ తెలిపారు. గురువారం దొరువులపాలెం గ్రామంలో గ్రామీణ తపాలా జీవిత భీమా రూ.60 వేలతో పాలసీ తీసుకున్న కుటుంబ యజమాని అలపాక శ్రీధర్ యేడాది తర్వాత అనుకోకుండా మరణించడం వల్ల, దానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను ఆయన భార్య అలపాక ఈశ్వరమ్మ పేరు మీద మంజూరు చేసి చెక్కును ఆమెకు అందచేశారు. తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ కలిగి గ్రామీణ ప్రజలందరికీ చేరువలో ఉన్న గ్రామీణ తపాలా జీవిత భీమా పాలసీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా 19 నుండి 55 సంవత్సరాల మధ్య డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ చదువుకున్న, ప్రభుత్వ, కార్పొరేషన్ ఉద్యోగులు, వతి విద్యా నిపుణులు, ప్రైవేట్ విద్యాసంస్థల ఉద్యోగులందరూ భారత తపాలా శాఖ అందించే ఈపిఎల్ఐకి అర్హులని తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకి అందుబాటులో గ్రామీణ తపాలా భీమా పాలసీ ఉందని, పాలసీదారుడు మరణిస్తే వాయిదాలతో సంబంధం లేకుండా పాలసీ విలువ అప్పటి వరకు జమ అయిన బోనస్ చెల్లించ పడుతుందన్నారు. ప్రీమియంను దేశ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో చెల్లించవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం మీ దగ్గరలోని పోస్టాఫీసులో కానీ లేదా మా డెవలప్‌మెంట్ ఆఫీసర్ సురేశ్ కుమార్‌ను ఈ ఫోన్ నెంబర్‌తో (9398427530) సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో ఈపూరు గ్రామ సర్పంచ్ నాగేంద్ర, నిడిగుంటపాలెం పోస్టుమాస్టర్ శ్రీధర్, బ్రాంచి పోస్టుమాస్టర్ ఉమామహేశ్వరరావు, గ్రామ వాలంటీర్లు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

దోషులను శిక్షించే వరకూ పోరాటం

ప్రజాశక్తి-గూడూరు: నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన గుర్తుతెలియని దుండగులను కఠినంగా శిక్షించాలని తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని అంబేద్కర్ అభిమానులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ అభిమానులు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ నంద్యాల బొమ్మల సత్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చూపుడువేలు, ముక్కును తొలగించి, తలపై బండ రాతితో మోది బండను ఉంచి అవమానించి, దేశంలోని 85 శాతం మంది బహుజనుల మనోభావాలకు అవమానం కలిగించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. వారిపై అట్రాసిటీ కేసును నమోదు చేసి, శాశ్వతంగా కారాగారంలో ఉంచాలని డిమాండ్ చేస్తూ గూడూరు పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి అరవ పార్వతయ్య, బిఎస్పీ నాయకులు నాసిన భాస్కర్ గౌడ్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎల్వి సుబ్బయ్య, యునైటెడ్ ఫోరం నాయకులు వేగూరు విజయ్ కుమార్, గూడూరు డివిజన్ అట్రాసిటీ కమిటీ మెంబర్ కూరపాటి రవీంద్రబాబు, అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తాజుద్దీన్, దాసరి కష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పారి భాస్కర్, బెస్ట్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలం సిరుగురాజుపాలెం గ్రామపంచాయతీలో దిగువ గూళూరు గ్రామం మాజీ సర్పంచ్ సుర చెంగల్ రాయులు అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున రుయా హాస్పిటల్‌లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఆర్కే రోజా అన్న వెసీపీ నాయకులు వై.కుమారస్వామి రెడ్డి, సిరుగురాజుపాలెం సర్పంచి మురళీమోహన్ కలిసి మత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మతుని కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని, శరీర దఢత్వాన్ని, మనోబలాన్ని పెంచేది ఆటపాటలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రవికిరణ్, స్వామి వీధి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శరవణ లు పేర్కొన్నారు. గురువారం పట్టణం, స్వామి వీధి శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ శరవణ విచ్చేసి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో పాల్గొనడంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి "చెస్"లో గెలుపొందిన జ్యోతి ప్రకాష్ ,, "కరాటే "లో ట్రోఫీ గెలుపొందిన పునీత్ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. అనంతరం పిఇటి మహేష్ కుమార్, నవీన, మహదేవన్, జోనల్ సతీష్ మాట్లాడుతూ క్రీడలు అనేవి విద్యార్థులకు భవిష్యత్తులో ఒక భాగమని, ఆలోచన శక్తిని, అన్ని రంగాలలో పాల్గొనే ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ బాలాజీ, జోనల్ డీన్ తిరు, జోనల్ ప్రైమరీ ఇన్‌ఛార్జ్ లావణ్య, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్‌కు అభినందనలు

తిరుపతి సిటీ : ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్‌గా ఉన్న రవికుమార్ కోయంబత్తూరుకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో రీజినల్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ రాధాకృష్ణ గురువారం నూతన రీజినల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి ఉభయ జిల్లాల అధ్యక్షుడు లేబూరు, రత్నకుమార్, కార్యదర్శి నరసింహ ప్రసాద్ వారిని కలిసి పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. డిప్యూటీ డైరెక్టర్ రీజినల్ ఫైనాన్స్ రజనీకాంత్ ను కలిసి సత్కరించారు.

ఎమ్మెల్యే ఆదిమూలాన్ని విమర్శించడం సరికాదు

ప్రజాశక్తి-సత్యవేడు రూరల్: ప్రజలకోసం పనిచేస్తున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం గురించి టిడిపి నాయకులు మాట్లాడడం సరికాదని స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో సత్యవేడు మండల అధ్యక్షుడు సుశీల్ కుమార్ రెడ్డి గురువారం మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలాన్ని ప్రజలు నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా నీరాజనాలతో స్వాగతం పలుకుతున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలు తీర్చడం టిడిపి నాయకులకు కనపడడం లేదా అని విమర్శించారు. ఈ సందర్భంగా మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గడప గడప కార్యక్రమాలలో పాల్గొని ప్రజల కష్టాలని తెలుసుకుని సహాయం చేసేవారన్నారు. ఎమ్మెల్యే అదిమూలంను రాష్టంలోని వైసిపి అధిష్టానం నిత్యం ప్రజలలో ఉంటున్న ఎమ్మెల్యేగా గుర్తించి అభినందించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఇటువంటి

ప్రజల పక్షపాతి అయిన ఎమ్మెల్యేను చూడలేదని ప్రజలు కొనియాడుతున్నారని తెలిపారు. ఇకనైనా టిడిపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. ఇలాగే ఎమ్మెల్యే ఆదిమూలంపై లేనిపోని నిందలు వేస్తే రానున్న కాలంలో ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంపీ రవి, గోవిందస్వామి, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో టీటీడీ శిల్పకళాశాల విద్యార్థుల ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి: టీటీడీ శిల్ప కళాశాల విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం ఢిల్లీ లోని ఆర్ట్ గ్యాలరీలో వీరి ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయిస్తామని జేఈవో సదా భార్గవి చెప్పారు. కలంకారి కళను రాష్ట్ర కళ గా ప్రకటించేందుకు ప్రభుత్వాన్ని కోరే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఎస్వీ శిల్ప కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిల్పకళా ప్రదర్శన, అమ్మకాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సదా భార్గవి మాట్లాడుతూ 2020, ఫిబ్రవరిలో నిర్వహించిన తొలి ఎగ్జిబిషన్ కే 15 వేల మంది సందర్శకులు వచ్చారని ఆమె తెలిపారు. డాక్టర్, ఇంజినీరింగ్ మాత్రమే చదువులనే భ్రమ నుండి బయట పడి కళల అభ్యాసనా గొప్ప చదువేననే వాస్తవం ప్రజలు గ్రహించాలని ఆమె కోరారు. ఇలాంటి సాంప్రదాయ కళల పోషణకు టీటీడీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఎగ్జిబిషన్ లో 6503 మంది పాల్గొన్నారని ఆమె తెలిపారు. దీనికి కొనసాగింపుగా ఆగస్టు లో వర్క్ షాప్, నవంబరులో మరో ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. శిల్ప కళాశాల విద్యార్థులకు ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు, 3డి కంప్యూటర్‌లో శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న వారి కోసం సాయంత్రం కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. టీటీడీ శిల్ప కళాశాల దేశానికే రోల్ మోడల్ గా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. డిఇఒ భాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధిలో మార్పు రాలేదు : ఆచార్య పిసి.వెంకటేశ్వర్లు

క్యాంపస్ : పాలకులు మారుతున్న రాయలసీమ అభివద్ధిలో మార్పు రాలేదు అని ఆచార్య పిసి.వెంకటేశ్వర్లు అన్నారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రకాశం రీక్రియేషన్ సెంటర్ లో 'రాయలసీమ కరువు -విద్యా,ఉపాధి రంగాల సంక్షోభం - కర్తవ్యాలు' అనే అంశంపై రాయలసీమ విద్యార్థుల సదస్సు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సుకు పిడిఎస్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.ఆశ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది పాలకులు మారుతున్న రాయలసీమ ఎన్నో ఏళ్ళుగా కరువు,కాటకాలకు నిలయంగా ఉంది తప్పితే సమస్యలు పరిష్కరించబడటంలో ఎటువంటి మార్పు లేదన్నారు. రాయలసీమలోని ప్రసిద్ధ రచయితలందరూ ఇక్కడి కరువును, పేదరికాన్ని, వలసలను కవిత, కథ,సాహిత్య విమర్శ రూపంలో ప్రభావంతంగా చిత్రీకరించినప్పటికీ, అదంతా అరణ్యరోదనగానే మిగిలిపోయిందన్నారు. రాయలసీమ ప్రాంతసమస్యలపై ఇక్కడి మేధావులు, రచయితలు, విద్యార్థులు, యువకులు గళం విప్పాల్సిన తరుణం వచ్చిందన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్‌కుమార్, నాయకులు ఎ.సురేష్, ఎస్వీయూ అధ్యాపకులు డి.గోవిందులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వద్దు

నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పారిశుధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పక్కాగా జరగాలని, ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ 2వ వార్డు మురకంబట్టు పరిధిలో సత్తెమ్మ కోయిల్‌వీధి, కరణీకర్‌వీధి, మునీశ్వర్ కోయిల్‌వీధిలో పర్యటించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. స్వీపింగ్ ఏ సమయంలో చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడిచెత్త వేరువేరుగా సేకరిస్తున్నారా లేదా.. కాలువల్లో పూడిక ఏ సమయంలో తీస్తున్నారు.. బుష్ కటింగ్ ఎప్పుడు చేస్తున్నారని అని పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. డంపర్ బిన్ లకు, పుష్ కాట్‌లకు మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు.

పారిశుద్ధ్యపరంగా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. స్థానిక సమస్యలపై కార్పొరేటర్ నవీన్‌తో చర్చించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ పి.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మికులను పట్టించుకోని కేంద్ర బడ్జెట్

సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో కార్మికులు సంక్షేమంపై ఊసేలేదని సిఐటియు జిల్లా కమిటీ నిరసన తెలిపింది. గురువారం యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.చైతన్య అధ్యతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదరి సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడానికి మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ఎలాంటి ప్రతిపాదనలు చేయకపోవడం కోట్లాది మంది కార్మికులను నిరాన పరిచిందని విమర్శించారు. పేదలకు ఉద్దేశించిన కేంద్రప్రభుత్వ పథకాలకు అతితక్కువ కేటాయింపులు చేసి పేదల బతుకులను బుగ్గిపాలు చేసిందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయడానికి ఎలాంటి నిర్ణయాలు చేయలేదని మున్సిపల్ సర్వీసులను ప్రైవేటు పరం చేసి యూజర్



ఛార్జీలను వసూలు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించడం అన్యాయమని కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. మోడీ విధానాలకు నిరసనగా కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా ఏప్రిల్ 5న లక్షలాది మందితో ఢిల్లీలో జరుగు మహాధర్నాలో పాల్గొనాలని కోరారు. నాయకులు గిరిధర్ గుప్తా మిన్నల్ జ్యోతి, శివకుమార్, ప్రసాద్, గంగ, వరలక్ష్మీ పాల్గొన్నారు.

సోలార్ లైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ అశోక్ నేతృత్వంలో గురువారం పోతంబట్టు, పిహెచ్ కాలనీలో రూ.17లక్షలతో 45 సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సేవాభవంతో పేదలు అధికశాతం నివశించే ప్రాంతాలైన పోతంబట్టు, పిహెచ్ కాలనీల్లో సొంత నిధులతో సోలార్ లైట్లు ఏర్పాటు చేయడంతో ఎంతో అభినందనీ యమని కార్పొరేటర్ డాక్టర్ అశోక్ తెలిపారు. సేవాకార్య క్రమాలు నిర్వహించి పేదలను ఆదుకుంటానన్నారు.

హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు రూరల్: స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోటేరియన్ శ్రీవరిదిరెడ్డి సుబ్బారెడ్డి ధాతత్వంతో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంతకు ముందు కూడా చాలా సేవలు చేశామని, ఈ రోజు పోషకాహారం ఇచ్చిన దాత వి.సుబ్బారెడ్డి కి అభినందనలు తెలియజేశారు. మరిన్ని సేవలు చేయుటకు రోటరీ క్లబ్ ముందుంటుందని తెలిపారు. వరిదిరెడ్డి సుబ్బారెడ్డి నెలకు సరిపడా పోషకాహారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అతనికి అభివందనలు తెలియచేశారు. మయూరి శ్యామ్ మాట్లాడుతూ హెచ్ఐవి ఒక వ్యాధి కాదని మీరంతా సంతోషంగా ఉండి బలమైన ఆహారం తీసుకుని, సరైన వ్యాయామం చేసి ఇమ్యునిటీ పెంచుకుంటాఊ, అలాగే డాక్టర్స్ సలహాలు తీసుకొని సంరక్షించుకోవాలని సూచించారు. రోటరీ సేవలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కిరణ్ చక్రవర్తి, కార్యదర్శి రవికుమార్, దాత రోటేరియన్ వరిదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ రోటేరియన్లు బి.దశరథ రామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్ , పి.వి.కష్ణయ్య, జి.జి. నాయుడు, బి.రాంప్రసాద్, బలరాంరెడ్డి, ప్రభుత్వ డాక్టర్లు, నర్సులు, కో ఆర్డినేటరు సురేఖ పాల్గొన్నారు.

అచ్చమ్మ అగ్రహారం ప్రభుత్వ పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-పాకాల: అచ్చమ్మ అగ్రహారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎన్సీఈఆర్టీ, ఎస్సీఈఆర్టీ బందం మండలంలోని కే వడ్డేపల్లి పంచాయతీ అచ్చమ్మ అగ్రహారం పాఠశాలను ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి బంద సభ్యులు గురువారం ఉదయం సందర్శించారు. పాఠశాలలో గల మౌలిక సదుపాయాలు, విద్యార్థి కేంద్రీకత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠశాల మరుగుదొడ్లు, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి వంటి కార్యక్రమాలపై ఆరా తీశారు. ఎస్‌సిఇఆర్‌టి అసిస్టెంట్ డైరెక్టర్ మదుల భరద్వాజ్ పాఠశాల సందర్శన పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. ఎన్‌సిఇఆర్‌టి మెంటార్ టీచర్ దివ్య సింగ్ మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం పాఠశాలలో రూపురేఖలు మార్చిందని, పాఠశాల చాలా అందంగా ఉందని, పాఠశాలలో అమలయ్యే అనేక కార్యక్రమాలు చాలా బాగున్నాయని అన్నారు. మరో మెంటార్ పంకజ్ ఉత్రేజా మాట్లాడుతూ తాము ఇక్కడ పరిశీలించిన అన్ని విషయాలు ఎన్‌సిఇఆర్‌టిలో చర్చించి ఢిల్లీలో తమ పాఠశాలల్లో కూడా ఇదేవిధంగా

అమలు జరిగేలా చూస్తామన్నారు. మండల విద్యాశాఖాధికారి బాబ్జి దగ్గరుండి సందర్శన బందానికి పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సదుపాయాల గురించి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిఎంఒ సురేష్, ఢిల్లీ టీం అనురాధ, భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జ్, ఉపాధ్యాయ బందం, సిఆర్‌పి జ్యోతి పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి మంత్రి రోజా సాయం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం కేంద్రం దాసరి వీధిలోని వైసీపీ కార్యకర్త తులసి కి క్యాన్సర్ సోకింది. విషయం తెలుసుకున్న మండల సోషియల్ మీడియా కన్వీనర్ జగదీష్ తులసి కి క్యాన్సర్ సోకిందని ఆర్థిక సాయం అందించాలని మంత్రి సోదరుడు రాంప్రసాద్ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనులు, క్రీడా శాఖ మంత్రి రోజా దష్టికి తీసుకెళ్లారు. అమె వెంటనే స్పందించి గురువారం రోజా ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. వారి మెడికల్ రిపోర్ట్ చూసి టాటా క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వైసీపీ అభివద్ధికి కషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు ఎటువంటి ఆపద వచ్చినా తాను వెన్నంటి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట, పుత్తూరు వైసీపీ నాయకులు, శ్రీవిద్య కళాశాల అధినేత ఉమామహేశ్వర్, నాయకులు పాల్గొన్నారు .

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని కీలపూడి ఆర్‌బీకే పరిధిలో ఉచిత పశువైద్య శిబిరం గురువారం ఉదయం ఏర్పాటు చేశారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా ఏరియా డైరెక్టర్ డాక్టర్ వై ఇందిరమ్మ పాల్గొన్నారు. దూడలకు నట్టల నివారణ మందు త్రాగించడం, గర్భకోశ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. చికిత్స చేసిన వాటిల్లో 74 పశువులకు విడుదల నివారణకు మందు, 21 దూడలకు నట్టల నివారణ మందు, 15 పశువులకు గర్భ కోసం చికిత్సలు అందించారు. డాక్టర్ ఇందిరమ్మ మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులు తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో పశువైద్య సహాయకులు డాక్టర్లు పాడి పశువులకు ఉచిత అందిస్తున్న వైద్యాన్ని, మందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాతావరణాలు మంచువలన దోమలు విరోచనాలు దూడలకు ఎక్కువ గురిచేస్తుంది. వాటి నుంచి రక్షించుకొనుటకే ఈ పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ధనంజయలు, పశువైద్య సహాయకులు రఘు, గంగాధర్ పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్యాబోధన

ప్రజాశక్తి-బాలాయపల్లి: అంగన్‌వాడీలలో ఆట పాటలతో విద్యా బోధన అందిస్తున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్త వెంకటమ్మ పేర్కొన్నారు. గురువారం డ్రాయింగ్ పద్ధతిలో విద్యా బోధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రంలో ఆంగ్ల విద్యా బోధనతో పాటు ఆటపాటలతో చదువుపై ఆసక్తి కల్పిస్తున్నామన్నారు. గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా భారతి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE GUDUR
O.S.No.144 OF 2019

Yaram Anil Kumar @ Anil Naidu, S/o Late Ankaiah, r/o Gogninenipuram, Nellaturu Village, Gudur Rural Mandal,Tirupati (Dist). .... Plaintiff

VS

SulluruKrishnaiah S/o Pondaiah r/o Vendodu Village, Gudur Mandal, Tirupati (Dist). ....Defendant

నోటీసు

ఇందుమూలముగా తెలియచేయడమేమనగా పై నెంబరు కేసునందు గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గూడూరు వారు మీ నోటీసుకు గాను తేది.31.03.2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున పై తెలిపిన తేదిన పై తెలిపిన కోర్టునకు ఉదయం10.00గంటలకు మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసింది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
Y. అరవింద్, M.B.A, LLB,
వాది తరపు న్యాయవాది
గూడూరు- 524 101.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE
O.S.No.135 OF 2019

Pallan Raghavaiah, S/o Late Pitchaiah, Retd Govt. Teacher. r/o Janakirampet. Gudur SPSR Nellore (Dist) .... Plaintiff

VS

Pokapudi Murali, S/o Lakshmaiah, Govt. Teacher m.p.p, Elementary School, work is at Kadivedu Village, Chillakur (m), SPSR Nellore (Dist). ....Defendent

నోటీసు

ఇందు మూలముగా తెలియజేయునది మేమనగా పై నెంబరు కేసు నందు గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గూడూరు వారు మీ నోటీసుకు గాను తేది:20.02.2023 కి వాయిదా వేసి ఉన్నారు. కావున పై తెలిపిన తేదిన పై తెలిపిన కోర్టునకు ఉదయం 10.00గం॥లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
S. UMA SANKAR, B.L.,
వాది తరపు న్యాయవాది, గూడూరు

శ్రీ సూళ్ళూరుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. / 2023
I.A.No. 537/ 2022
O.S.No. 174 / 2022

మినుకు శంకర్ .....వాది

Vs

మామిళ్ళ సాయప్పుగారి వెంకటసుబ్బయ్య ..... ప్రతివాది

To
మామిళ్ళసాయప్పుగారి వెంకటసుబ్బయ్య S/o సుబ్బన్న R/o ఆత్రేయవీధి, రాఘవయ్యపేట, సూళ్ళూరుపేట టౌన్ & మండలం, తిరుపతి జిల్లా.

నోటీసు

ఇందు మూలముగా మీకు తెలియజేయునది మేమనగా వాది మీ మీద సూళ్ళూరుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో శాశ్వతపు ఇంజంక్షన్ కొరకు దావా వేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు కొరకు తేది: 23.02.2023న పైకోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదిన ఉదయం 10.30గంటలకు మీరు గానీ మీ తరపున ప్లీడరు గాని తప్పక హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమున పై కోర్టు వారు పై చెప్పబడిన వ్యాజ్జమును పరిష్కారము చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు న్యాయవాది
T. తిలక్ కుమార్ B.A, L.L.B
అడ్వకేట్, సూళ్ళూరుపేట.